సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 21 । మే । 2023



ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

ఆరిలోవ: హైస్కూల్ ప్లస్‌-2 స్కూళ్లలో పీజీటీలుగా స్కూల్ అసిస్టెంట్ల నియామకానికి డీఈవో కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.



విద్యార్థులే అంబాసిడర్లు

ఏయూకి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌ని నిర్మించే దిశగా విద్యార్థులు కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అన్నారు. IIలో



హుండీ ఆదాయం లెక్కింపు

కనకమహాలక్ష్మి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 50 రోజులకు గానూ రూ.36.74 లక్షలు సమకూరింది. IIలో

మసాజ్ పోలీస్ మస్తు వసూల్



- నెలకు రూ. 8 లక్షల మామూళ్లు
- ఓ స్పెషల్ ఏసీపీ చేతివాటం
- 'టాస్క్' పెట్టుకుని మరీ చేయి కలిపిన మరో ఏసీపీ
- మధ్యవర్తులుగా ముగ్గురు స్పా నిర్వాహకులు
- మసాజ్ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

ఆయనో 'స్పెషల్ ఏసీపీ'. మసాజ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ఆయనకు ప్రతీ నెలా స్పెషల్ ట్రీట్‌మెంట్ అందాల్సిందే. ప్రతీ నెలా ఆయా స్పా నిర్వాహకులు రూ. 8 లక్షల చొప్పున ఆయనకు ముట్టచెప్పాల్సిందే. లేనిపక్షంలో వీఐపీ రోడ్‌లో ఉండే ఓ స్పా నిర్వాహకుడిపై చేయి చేసుకున్నట్టుగానే అందరికీ చేతిదెబ్బ రుచిచూపాల్సి వస్తుందనే వార్నింగ్‌లూ ఇస్తారాయన. దీంతో ముగ్గురు స్పా నిర్వాహకులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేసి మరీ ఆయనకు ముట్టచెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. మరోవైపు ఈ వసూళ్ల వ్యవహారంలో కూడా 'టాస్క్' పెట్టుకుని మరీ మరో ఏసీపీ చేతులు కలుపుతున్నారు. వీరి చేతి 'ప్రతాపం' తెలియకుండా ఉండేందుకు 'మనోహరం'గా ప్రతీ నెలా ఠంచనుగా రూ.8 లక్షల 'సిరి' సంపదలను వారికి అందించేందుకు ప్రతీ స్పా నుంచి వసూలు చేసి మరీ అందిస్తున్నట్టు తెలుస్తోంది. మసాజ్ పేరుతో సాగిస్తున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తు మసాజ్‌లో ఊగిపోతుండటం గమనార్హం. ఉన్నతాధికారుల ఆదేశాలతో తూతూ మంత్రంగా దాడులు చేసి...ఆ తర్వాత యథావిధిగా కార్యకలాపాలు సాగిస్తున్న వైనంపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

బయోమెట్రిక్‌తో ఎంట్రీకి అడ్డుకట్ట

వాస్తవానికి స్పాలను ఏర్పాటు చేసుకోవడం చట్టపరిధిలోనే ఉంది. అయితే, కేవలం మానసిక, శారీరక ఒత్తిడులను తగ్గించేందుకు ఒక శాస్త్రీయమైన పద్ధతిలో మసాజ్‌ను చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం సదరు థెరపిస్టులకు శిక్షణ కూడా ఉంటుంది. అయితే, విశాఖపట్నం పరిధిలోని కొన్ని మసాజ్ కేంద్రాల్లో ఇందుకు భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. మసాజ్‌ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారు. పోలీసులు నేరుగా లోపలికి రాకుండా అడ్డుకట్ట వేసేందుకు ఈ బయోమెట్రిక్‌ను ఉపయోగిస్తున్నట్టు తెలుస్తోంది. కేవలం స్పాకు చెందిన వారు మినహా ఎవ్వరైనా లోపలికి ప్రవేశించాలంటే కచ్చితంగా బయోమెట్రిక్ కార్డు ఉపయోగించాల్సిందే. అంతేకాకుండా సదరు మసాజ్ నిర్వాహకులు ఏకంగా సభ్యత్వ కార్డును కూడా తమ వినియోగదారులకు ఇస్తున్నారు. ఈ కార్డు ఉన్నవారికి మసాజ్ ధరలో రాయితీ కూడా ఇస్తున్నారు. అయితే, వీటి నిర్వహణలో జరుగుతున్న ఉల్లంఘనలపై పోలీసులు తనిఖీలు చేసి వెంటనే మార్పులు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ సిస్టంను నిలిపివేయాలని ఆదేశాలూ ఇచ్చారు. అయితే యథావిధిగా కొనసాగుతున్నప్పటికీ చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఇందుకు మామూళ్ల చేతులు మారడమే కారణమనే ఆరోపణలున్నాయి.

ఇతర రాష్ట్రాల నుంచి..

విశాఖపట్నం పరిధిలో ఉన్న అనేక మసాజ్ సెంటర్లల్లో రాష్ట్రానికి చెందిన యువతులు కంటే ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. ప్రధానంగా ఉత్తరాదితో పాటు ఈశాన్య రాష్ట్రాలకు చెందినవారిని తీసుకొస్తున్నారు. వారికి ఉండేందుకు వసతి కూడా కొద్ది మంది మసాజ్ సెంటర్ల నిర్వాహకులు కల్పిస్తున్నారు. మరోవైపు అనేక ప్రాంతాల్లో కనీసం అనుమతి లేకుండా కూడా మసాజ్ సెంటర్ల నిర్వహణ జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వీటివైపు కనీసం పోలీసులు కన్నెత్తి చూడడం లేదు. స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలను ఆసరాగా తీసుకుని అందినంత దోచుకుంటున్నారు. స్థానిక స్టేషన్‌తో పాటు ప్రత్యేకంగా ఈ 'స్పెషల్' ఏసీపీకి ప్రతీ నెలా చేయితడుపుతుండటంతో అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మసాజ్ సెంటర్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. ప్రతీ స్పాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, రూముల్లో కాకుండా కేవలం తెరలు (కర్టెన్లు) వేసి సెంటర్లను నిర్వహించుకోవాలని గతంలో పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. వీటిని ఏ ఒక్కరూ అమలు చేయకపోయినప్పటికీ చర్యలు లేకపోవడం వెనుక మామూళ్ల మసాజ్ ప్రధాన కారణమన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? వారు కూడా మామూళ్ల మసాజ్ మత్తులో తూగుతారా చూడాల్సి ఉంది.

నేడు 'సాక్షి' చిత్రలేఖన పోటీలు

అల్లిపురం: సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో ఆదివారం బాలలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు రేసపువానిపాలెం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో రెండు కేటగిరీల్లో 10 ఏళ్లలోపు, అలాగే 10 నుంచి 16 ఏళ్లలోపు విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. జూనియర్ విభాగంలో 'సేవ్ వాటర్', సీనియర్ విభాగంలో 'బ్యూటీ ఆఫ్ వైజాగ్' అంశాలలో పోటీలు ఉంటాయి. విజేతలకు మేయర్ గొలగాని హరివెంకట కుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు డ్రాయింగ్‌కు అవసరమైన షీట్లు, ఇతర సామగ్రిని వెంట తెచ్చుకోవాలి.

'సమాధి' వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాల



గోపాలపట్నం జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాత గాజువాకలో ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న నాయకులు

- చంద్రబాబు తీరుకు సర్వత్రా నిరసన
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆందోళన

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సెంటు భూమి సమాధి కట్టుకోవడానికే పనికొస్తుందంటూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన ఆగ్రహ జ్వాల చల్లారడం లేదు. చంద్రబాబు వ్యాఖ్యలకు జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొన్నిచోట్ల ఆందోళన చేపట్టగా మరికొన్ని చోట్ల మానవహారాలు నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో గాజువాక జంక్షన్‌లో ధర్నా నిర్వహించారు. పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఆయనవి అహంకార పూరిత వ్యాఖ్యలని మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు ఎస్‌ఎ రెహమాన్ ఆధ్వర్యంలో గోపాలపట్నం బంక్ జంక్షన్‌లో పార్టీ నాయకులు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు. పెందుర్తి నియోజకవర్గంలో 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ అడవివరం జంక్షన్‌లో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను ఆధ్వర్యంలో తాళ్లవలస జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 8వ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి నేతృత్వంలో సాగర్‌నగర్ జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. పద్మనాభం మండల కేంద్రంలో జెడ్పీటీసీ సుంకర గిరిబాబు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఆనందపురం జంక్షన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యంల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ నాయకులు ఆరిలోవ బీఆర్‌టీఎస్ రోడ్డులో నిరసనలో భాగంగా ర్యాలీ, మానవహారం చేపట్టారు. గాజువాకలో జరిగిన ధర్నాలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు వంశీరెడ్డి, నర్సింహపాత్రుడు, సుజాత, చందు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, కార్పొరేటర్లు ఎం.నానాజీ, కొణతాల సుధ, బళ్ల లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు, ఆనందపురంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కోరాడ వెంకట్రావు, సీఈసీ సభ్యుడు కె.శ్రీకాంత్‌రాజు, ఆరిలోవలో జరిగిన నిరసనలో పార్టీ నాయకులు అక్కరమాని వెంకట్రావు, కార్పొరేటర్లు రోహిణి, సునీత, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

కేఎఫ్‌సీకి రూ.2 లక్షల ఫైన్



మాట్లాడుతున్న జేసీ విశ్వనాథన్

మహారాణిపేట: ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ పాటించని పలు సంస్థలకు జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ జరిమానా విధించారు. ఫుడ్ అండ్ సేఫ్టీ యాక్ట్ 2006 కింద ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటీవల తనిఖీలు చేసి.. పలు హోటళ్ల, ఆహారసంస్థలపై కేసులు నమోదు చేసి శాంపిల్స్ సేకరించారు. వీటిని స్టేట్ ఫుడ్ లేబొరేటరీ (నాచారం,హైదరాబాద్)కి పంపగా కల్తీగా నిర్ధారించింది. ఈ మేరకు ద్వారకానగర్‌లోని కేఎఫ్‌సీ రెస్టారెంట్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. మిగతా మూడు కేసుల్లో వివిధ ఆహార సంస్థలకు రూ.50 వేల చొప్పున జరిమానా విధించారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



హజ్ యాత్రికులకు కిట్లు అందజేస్తున్న కె.కె.రాజు

సీతంపేట: విశాఖపట్నం యాసీన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న వారికి శనివారం వాక్సినేషన్ చేయించి, శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు హజ్ యాత్రికులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ సంవత్సరం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న 1,814 మంది యాత్రికులకు రూ.80వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపీ హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం పక్షపాతి అని కొనియాడారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎ రెహ్మాన్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఇమ్రాన్, యాసిన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అహ్మదుల్లాఖాన్, కార్యదర్శి రెహమతుల్లాబేగ్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫరూఖీ, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బర్కత్ ఆలీ, ఇమ్రాన్, కోఆప్షన్ సభ్యులు ఎం.డి.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'పాలిసెట్'లో 87.32 శాతం ఉత్తీర్ణత



మనశ్విని (37వ ర్యాంకు)

మురళీనగర్: పాలిసెట్ 2023 ఫలితాల్లో విశాఖ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పరీక్షలో 87.32 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 85.39 శాతం, బాలికలు 90.30 శాతం ఉత్తీర్ణులయ్యారు. జిల్లా నుంచి 12,043 మంది విద్యార్థులు పాలిసెట్ పరీక్షలు రాయగా వీరిలో 10,516 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలురు 7,311 మందిలో 6,243 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 4,732 మందికి గానూ 4,273 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు అత్యుతమ ర్యాంకులు సాధించారు. శెంబంగి మనశ్విని, గొంప రక్షితాద్రిలు 37వ ర్యాంకు సాధించారు. వీరు 120 మార్కులకు 119 సాధించారు. డి.స్టీఫెన్ 120కి 118 మార్కులు సాధించి 51వ ర్యాంకు సంపాదించారు. కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఉచిత శిక్షణ పొందిన విద్యార్థుల్లో 90 శాతం మంది ఉత్తర్ణులయ్యారని విశాఖ జిల్లా పాలిసెట్ కో-ఆర్డినేటర్ కేడీవీ నరసింహారావు తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED

Ascent Classes, a premier Institute for IIT-JEE and NEET requires

Principals ▶ Dynamic, Sincere and dedicated candidates with a proven track record in academics and administration. Good Communication Skills and fluency in English are essential.

Senior Lecturers ▶ In Maths, Physics and Chemistry with proven experience in teaching Advanced for IIT - JEE. ▶ With Good experience in teaching Intermediate in English & Sanskrit Languages

Junior Lecturers ▶ In Maths, Physics and Chemistry with fair subject knowledge and Communication skills. Preference will be given to NET/SLET/CSIR qualified candidates.

Front Office Executives ▶ Female graduates with good communication skills in English, Telugu and Hindi.

CALL / WALK IN FOR AN INTERVIEW on 22nd May to 27th May, 2023 between 10am to 4pm at:

ascent CLASSES — Opp. to Sampath Vinayayagar Temple, Asilmetta Visakhapatnam.
Focussing on IIT-JEE & NEET ✆95420 63689
You may send your resume to ascentclasses@gmail.com

ఏయూకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌ని నిర్మించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి కోరారు. ఏయూ అమెరికన్ కార్నర్‌లో మేకింగ్ ఆఫ్ సోషల్ మీడియా అంశంపై శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏయూకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లుగా విద్యార్థులే నిలుస్తారన్నారు. సామాజిక మాధ్యమాలను సాధనంగా మార్చుకుని ఏయూ ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. అనంతరం సామాజిక మాధ్యమాల వినియోగం, అవకాశాలు తదితర అంశాలపై ఇన్ఫినిటమ్ సీఈవో రాహుల్ రాఘవేంద్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ చెయిర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జున రావు ప్రసంగించారు.

WANTED LECTURERS
Required Qualified & Experienced Staff to teach Intermediate Students

Mathematics - 1 (M.Sc)	Physics - 1 (M.Sc)
Chemistry - 1 (M.Sc)	Botany - 1 (M.Sc)
Zoology - 1 (M.Sc)	Telugu - 1 (M.A)
English - 1 (M.A)	Sanskrit - 1 (M.A)
Principal - 1	Computer Operator - 1

Walk in interview : on 22-05-2023 to 24-05-2023.
JAAMIA JUNIOR COLLEGE
4-96, PeddaNarava, Pendurthy(M), Visakhapatnam- 530027
Cell: 6302307583, 8184924840, 9703924840

25న మెజిస్టీరియల్ విచారణ

మహారాణిపేట : గత ఏడాది మార్చి 5న కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన గుంపాన శ్రీను అలియాస్ శ్రీనివాసరావు చనిపోయారని, ఆ మరణాన్ని లాకప్ డెత్‌గా పరిగణించి జిల్లా కలెక్టర్ మెజిస్టీరియల్ విచారణ చేయాలని విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 25న కలెక్టరేట్‌లోని కార్యాలయంలో విచారణ చేపట్టనున్నట్లు ఆర్డీవో శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరావు ఎస్.కోట సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో అనారోగ్యానికి గురయ్యారని, గత ఏడాది మార్చి 4న చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారని, 5న మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. శ్రీనివాసరావు మరణానికి సంబంధించి తెలిసిన వారు 25న విచారణకు హాజరై లిఖిత పూర్వకంగా వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు.

పాలిసెట్‌లో శశి విద్యార్థుల ప్రతిభ

తగరపువలస: పాలిసెట్–2023 ఫలితాల్లో సంగివలస శశి విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జి.రక్షిత సాయి 37, డి.స్టీఫెన్ 51, పి.చరణ్ 63, డి.కృష్ణం నాయుడు 98వ ర్యాంకు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

కనకమహాలక్ష్మి హుండీ ఆదాయం రూ.36.74 లక్షలు

డాబాగార్డెన్స్: కనక మహాలక్ష్మి హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. ఈ ఏడాది మార్చి 31 నుంచి ఈ నెల 20 వరకు (50 రోజులు) హుండీల ద్వారా వచ్చే ఆదాయాన్ని లెక్కించారు. రూ.36,74,527 నగదు, 73 గ్రాముల బంగారం, కేజీ 220 గ్రాముల వెండి వచ్చింది. అలాగే యూఎస్‌ఏకు చెందిన 46 డాలర్లు, ఆస్ట్రేలియాకు చెందిన 5 డాలర్లు, మలేషియాకు చెందిన 20 రింగిట్స్, వివిధ దేశాలకు చెందిన 10 కరెన్సీలు వచ్చాయి. హుండీ ఆదాయం లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు సత్యరూపవాణి, సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, ఆంజనేయస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు, కె.తిరుమలేశ్వరరావు, గోపాలపట్నం శ్రీహరి సేవా సంఘం సభ్యులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ మహాపాత్రో, భాస్కరరావు పాల్గొన్నారు.

దరఖాస్తులను 25లోగా సమర్పించండి

మహారాణిపేట : జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు www.ipr.ap.gov.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన అక్రిడిటేషన్ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ ఎ.మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అప్లికేషన్‌తోపాటు, సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ నెల 25 వరకు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Affiliated to Dr. YSR UHS, APSAHP Council & Inter Boards
పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
DDR COLLEGE VISAKHAPATNAM
Best Job Guaranteed Bachelor & Diploma Courses
• MPHW/GNM
• DMLT/BSC MLT
• D.ANASTESIA/DIALYSIS
• D.CATHLAB
✓30 Years old campus ✓100% Thery and Practicals ✓Parcticals @ KGH ✓100% Placements ✓Best College in Vizag
8919624744, 9700234566, 7989758868

Education

ఉచిత విద్య
■ శ్రేష్ఠ ఉచిత విద్య ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్: మన SC విద్యార్థులకై అన్ని సబ్జెక్ట్‌తో పాటు, 2022 పరీక్ష మోడల్ పేపర్ ఉన్న మెటీరియల్స్ కోసం సంప్ర॥ 96665 38737, 6305718267. [A-2491]

HOME TUITIONS
■ S.S.Home Tuitions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (All Bran). Want M/F. Ph : 77998 85853, 94904 30125 [V- 4283]

SPOKEN ENGLISH
■ Join Spoken English n Grammar Classes for all competative exams and for all age groups. (Handwriting n phonetics includes). Krishna Towers, Ramatalkies. Ph : 88972 20659 [V- 1882]

Real Estate

■ నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

BUILDING & CONSTRUCTION
■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును నీళ్ళబోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్ పుట్టి అన్నింటితో కలిపి డెవలప్‌మెంట్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5691]

CONSTRUCTIONS & INTERIOR
■ Construction, Planning Approval, Interior Designs, Ceilings, Modular Kitchen, Carpenter works. Contact : 96424 06518 [V- 776929]

FLAT FOR SALE
■ RERA Approved / Brand New Flat For Sale @ PARADESIPALEM, Vizag. Ajanta Arcade, Marikavalasa, Paradesipalem Near Metro & Pollock International School 1315 Sft 2 BHK, 1 Car parking. Ph : 99661 21196, 93812 03466 [V-1888]
■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ 3BHK 1620 N/S, U/C Maddilapalem, 3 BHK 1450 E/W/F U/C. Gurudwara, 3 BHK 1700 E/F. Lawsonbay Colony. No Agents. Ph : 83412 69391 [V- 6618]
■ 3BHK 1380 N/S, U/C 75 Lakshs Madavadhara VUDA Colony, 3 BHK 2300 Sft. E/F ready to Move, Muralinagar No Agents. Ph : 83412 69391 [V- 6619]

FLAT FOR SALE
◆ Gated Community Premium Deluxe Flats ◆ Ready to Occupy ◆ Quality Constructions Approvel by GVMC & VUDA ◆ 2 BHK 1250 SFT & 3 BHK 1512 SFT E/F 100% Vastu
BOTTAVANIPALEM, MADHURAWADA
70134 09070, 93229 95678

FLAT FOR SALE
2 BHK 1050 Sft. 1st Floor Group house south road facing Lift available at Sai Suguna Residency, Jyothi Nagar, Opp. Municipal School, 3rd Line Marripalem. Direct Parties only
77029 76182, 99485 19163

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft. NEW FLATS
VAISAKHI SKYLINE
YANDADA, VIZAG.
✆ 8184815118, 8520957200

FLATS FOR SALE
Flat for sale, East Facing 1350 Sft. Near Union Bank, P.M.Palem 2nd Bus Stop, Vizag.
93933 89389, 98483 12619

2&3 BHK DELUXE LUXURY FLATS FOR SALE
NEAR : KUNCHAMAMBA COLONY, GAJUWAKA
GATED COMMUNITY, AMENITIES PROVIDED
• SWIMMING POOL • GYM • MINI FUNCTION HALL • CHILDREN PLAY AREA
READY TO MOVE
98497 37854, 94945 18715

■ 19 Years old Flat 3 BHK N/F Ground Floor 1450 Sft. Flat for sale @ Visakhapatnam. Ph : 98855 69143, 91336 39393 [V- 4446]
■ 2 & 3 BHK Deluxe Flat with Car Parking, Generator @ Ring Road, Near Railway Station Anakapalli. Work in Progress. Ph : 98856 57999 [V- 10591]
■ అచ్యుతాపురం, సిరిపురం గార్డెన్ లే అవుట్‌లో 3 BHK, 1400 Sft. ఫ్లాట్స్ & సుజాతనగర్‌లో 2 BHK, 1100 Sft ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టు ఆక్యుపై. ఫోన్ : 62811 59714, 89855 07567 [V- 6620]
■ 2 BHK, 1180 Sft. West Facing, 59 Lacs, Newly Renovated Flat 23 Yrs old, Opp. Timpany CBSE 'A' Gate, CBM Compound Shreya Towers. Ph : 98661 72502, 93915 43302 [V- 6617]
■ 1730 Sft, N/F, 2 Car Parkings, Fully Furnished, Near Novatel Hotel, Beach Road, Sagar Sitara Apartments. Contact : 94923 40848 [V- 778134]
■ Flats for sale in Prahaladapuram, GPT 3 BHK 1550 Sft. E/F 2 BHK 1100 N&S Facing Handing over December 2023. Sri Sai Builders. Ph : 95810 49999, 96963 39999 [V-6511]
■ గోపాలపట్నం యల్లపువాని పాలెం 20 అ॥ రోడ్డులో GVMC ప్లాన్ ద్వారా నిర్మాణంలో ఉన్న East Facing 3 BR / 2 BR Flats, కార్ పార్కింగ్, 80% SBI PNB Fin..తో అమ్మకానికి కలదు. ఫోన్ : 79975 83399 [V- 10506]
■ Sale at Kommadi Limited Flats 2 BHK & 3 BHK No Gst & Amenities Charges Sft Rs.4,600/- Only. Cont : 95539 99928, 73965 85713 [V- 626]
■ 3 BHK 3 BA Flats with commercial Viability for sale. opp. West side, Midhilapuri Colony, 300 Mtrs from Jathara Jn. Madhurawada. Ph : 98668 62798 [V- 631]
■ Direct Owner, Ready to Occupy 2 & 3 B/R Flats, 1100 Sft, Lift Car Parking @ LBG Nagar, Ayyannapeta, VZM. Ph : 91331 71710, 98491 71710 [V-4341]

HOUSE FOR SALE
P.M.PALEM Semi Commercial 300 Sq.Yards (Individual House 233 Sq.Yards) FOR SALE
79937 56689

■ Free Furniture, Less price, More Amenities with Luxury Living, Gated Community Apts @ Gajuwaka. Ready to Move. Ph : 92466 44108 [V- 4282]
■ 560 Sft. 2 BHK E/F, Two Wheeler Parking 9 Ft Road Backside of GVMC Board School Harijan Street Allipuram. Ph : 91215 38353. At Lowest Price [V- 5913]
■ 2BHK Luxury Flats 920 Sft. North & South Facing Flats @ Madhurawada Besides Max Showroom. (2 Months to Occupy). Ph : 96663 69198, 94939 46978 [V- 5911]
■ 3BHK 1400 Sft Flat with Cupboards Marble FLR, CP, Xlent view, 24 Hrs. Wtr., @B.S.Layout, Sithammadhara @ 98 Lakhs. Ph : 92906 63125, 88976 93208 [V- 5910]
■ Ready to move 2bhk 1050sft E/W face flats for sale in vmrda layout & pollutions free zone, rera approved at Tagarapuvalasa. 9866746418 [G-7047]
■ పెందుర్తి ప్రశాంతి నగర్ 200గ॥ ఇండివిడ్యువల్ ఫ్లోర్ 1800Sft, E/F 33 అరోడ్, 3bhk అప్రూవ్ అమ్మకం. brt రోడ్ దగ్గరగా, ఇండివిడ్యువల్ ఇల్లు కలవు. 9131871713, 9494712018 [G-7043]
■ 1750 sft Ready to Occupy P.M. Palem 1st bus stop. 1125 & 1065 sft lost bust stop. 9440129192, 9615566666. [C-1161215]
■ 1475 Sft ప్లాట్ అమ్మకానికీ కలదు. విండాడ కావలసినవారు సంప్రదించండి : 8885252404. [C-784750]
■ 2 Bhk Flats at Duvvada Sector - 1, 2 South, Facing Flats, 1008 Sft. Plasterings Stage. 8008843568, 9000804070 [G-7074]
■ Kurmannapalem 3 Floor Building, E/F 1350 Sft, Only One Flat in Each Floor, near to Highway. Cont : 80088 43568, 90008 04070 [G-7075]

FLAT FOR LEASE
■ Flat for Long lease 10 Yrs for 7L with No Returns, 10L with Monthly Returns & Sales 45L with Continue finance in Madhurawada Near D-mart. Ph : 78010 72347 [V- 6605]

FUNCTION HALL LEASE
■ ఫంక్షన్ హాలు లీజు : విశాఖ మధురవాడలో మంచి రన్నింగ్ బిజినెస్‌తో నడుస్తున్న నాలుగు అంతస్తుల గల AC ఫంక్షన్ హాలు లీజుకు ఇవ్వబడును. వివరముల కొరకు. ఫోన్ : 99899 25097, 94918 35097 [V-1902]

HOUSE FOR SALE
■ పెందుర్తి, జుత్తాడలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ G+1 2BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీ. దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 776944]

INDIVUDUAL HOUSE FOR SALE
■ గోపాలపట్నం మెయిన్ రోడ్ రామాలయం వెనుక 3 సైడ్స్ 15'రోడ్స్ కలిగిన 1st, 2nd, 3rd ఫ్లోర్స్ గల పాత బిల్డింగ్ అమ్మకం. నో కార్ పార్కింగ్ 75 L. నిగోషబుల్. ఫోన్ : 95810 49999 [V-6512]

LAND FOR SALE
■ ఆనందపురం నీలకుండీలు 60 Feet రోడ్డులో 7 Acr, హైవే ఫేసింగ్‌లో 2 Acr, దబ్బందలో 7 Acr, విజయనగరం కలెక్టర్ ఆఫీసు దగ్గర 2 Acr అర్జెంట్ సేల్. ఫోన్: 70138 69898 [V-1904]
■ R తాళ్ళవలస పెట్రోల్‌బంకు ఎదురుగా దొరతోట వెళ్ళే తారురోడ్డుకి ఆనుకొని కమర్షియల్ స్థలం 970 గ॥ (97x90), East. F.Rs.32 వేలు గ॥ సంప్ర: 9989533457 [G-7007]

PLOT FOR SALE
Thagarapuvalasa VUDA Plot N/E Corner (35/50) 194 Sqyds. 11,000/- Final & KVR Layout Ayinada Jn. Ready for Constracation 288 Sqyds. (N/E) and 253 Sqyds. (E/F).
98496 26454

PLOT FOR SALE
అరకు వెళ్ళే దారిలో గోల్డ్ స్టార్ జం॥ దగ్గరలో రెడ్ సాండల్ మొక్కలతో వున్న ప్లాట్ తక్కువ ధరలో 100 గజాల నుండి కలవు. మీ పెట్టుబడికి సరైన అవకాశం మరియు భోగాపురం హైవే దగ్గరలో ఉడా ప్లాట్స్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్
76759 76859, 93914 05905

PLOT FOR SALE
N/E Corner, 491 Sq.Yd. VUDA Approved Layout. Opp. Vijetha Super Market. MADHURAWADA (PM PALEM), VIZAG
✆ 6302309290

PLOT FOR SALE
2000 Sq.yds West Facing 2nd bit from NH-5, @ Saipriya Layout, Madhurawada
93937 40888

PLOT FOR SALE
S.No.209/6, 1200 Sq.Yds. S.No.209/7,1597 Sq. Yds. Will be sold as a whole or Parts at Asivanipalem, Marripalem, VSP.
8125712347

LEASE / SALE
■ పౌడర్ కోటింగ్ ఫర్నిచర్ ఇండస్ట్రీ (మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న) లీజుకు గాని అమ్మకమునకు గాని కలదు. సెల్ : 9885564599 [G-79]

PLOT FOR SALE
■ Pendurthi Janachaitanya Layout, Near Railway Station. 30x60=200 Sq.yds. East, 30x59=195 Sqyds. West. Ph : 94401 08869 [V- 5912]
■ 150 Sqyds South, East Facing at Vepagunta, Sanathivanipalem Main Road Back Bite Plot For Sale. Ph : 98666 35058, 98492 80197 [V- 794532]
■ దాశమర్రి రఘు ఇంజనీరింగ్ కాలేజికి ఎదురుగా 3 కి.మీ. దూరంలో, కోరాడ, గిద్దపేట నందు ఊరికి ఆనుకొని శుభగృహ వెంచర్ నందు 275 చదరపు గజాలు, నార్త్, వెస్ట్ కార్నర్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 83286 05065, 88859 18909 [V-1893]
■ నర్సీపట్నం దగ్గరలో శ్రీ గంధం మొక్కలు భూమి 200 గజాలు 5 లక్షలు మరియు అచ్యుతాపురం మెయిన్‌రోడ్‌లో వుడా ప్లాట్లు తక్కువ ధరకు అమ్మకానికి కలవు. ఫోన్: 98857 88083 [V- 1903]
■ విశాఖ NAD కి 35 Kms దూరంలో K. కోటపాడు దగ్గరలో ఊరిని ఆనుకొని 100 చ॥గ॥ల ప్లాట్లు Land Conversion తో కలవు. చ॥గ॥ 3,499/-కే స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఫోన్: 89770 32577 [V-2475]
■ NH-16 ఆనందపురం – పెందుర్తి 6 లైన్స్ హైవేకు ఆనుకొని శొంఠ్యాం దగ్గరలో 250 గజాలు & 100 గజాలు రెండు బిట్లు అమ్మకంనకు కలవు. సంప్ర : 78937 65837 [V- 776945]
■ విజయనగరం అయినాడ జం॥ 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గెటెడ్ కమ్యూనిటీ 200, 600 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలాలు అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2696]
■ షీలానగర్ నుండి 3న్నర కి.మీలో సత్తివానిపాలెం సర్వే నెం. 7/BC సత్తెమ్మతల్లి గుడికి వెళ్ళే CC రోడ్ పక్కన N/F 30 ఫీట్ రోడ్‌లో 386 గజాలు, గజం 14000/- లకే అమ్మకం. ఫోన్ : 88979 72798, 98667 51662 [V- 776946]
■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 12 లక్షలకే 1 BHK Flat @ అచ్యుతాపురం. ఫోన్ : 88852 87788 [V- 794510]

PLOT FOR SALE
200 Sqy. VUDA Approved Plot. North Facing Compund wall with gate 40 Ft. Road Pendurthi. No Brokers
90636 48400

TO-LET
Two side by side buildings, E/F, 3 Floors each, nearly 8900 Sft. (4900 & 4000 sft.), commercial space with Lift facility, Near Subramanya Swamy Temple, NAD KOTHA ROAD, Suitable for Educational Institutions / Offices.
✆ 9849541472

■ వుడా ఇళ్ళ స్థలం ఆనందపురంకి అతి చేరువలో గొట్టిపల్లి దగ్గర 100 గ॥ నుండి 500 గ॥ల వరకు అందుబాటు ధరల్లో అమ్మకానికి కలవు. ఫోన్ : 62810 53686 [V- 1887]
■ 5 లక్షలకే 111 గజాలు గ్రేటర్ విశాఖ మున్సిపాల్టి 77వ వార్డు. వెంటనే ఇల్లు కట్టుకొనేల 166, 200 గజాలు బిట్లు 40 కలవు. EMI కలదు. ఫోన్ : 73864 14017 [V-6609]
■ మధురవాడలో 3000 గజాలు మరియు Airport Bhogapuram వరకు అర ఎకరము నుంచి 100ac వరకు NH16 ఆనుకొని కమర్షియల్ లే అవుట్ పర్పస్ ల్యాండ్స్ కలవు. కొన్న, అమ్మిన సంప్రదించండి. శిరుగుడి వాసు 9866029694. [S-1154295]
■ Chepaluppada Sindhu Nagar Greater vishakapatnam Municipal Corporation 220 Sqyds N/F Plot For Sale Ph: 9424216293 / 9030443068 [HA-93228]

RENT / LEASE
■ Commercial Space Available For Rent / Lease 1485 Sft + 1417 Sft = 2902 Sft (4th Floor, Navaratna Trade Centers, Beside Meghalaya Hotel. Contact timings : 11 am to 7 pm. Ph : 98491 23328, 63034 54266 [V- 17720]
■ Rent / Lease Best Business Location For Office, Call Centers, Coaching Centers, Educational Institutes 12500 Sft Total : 4th Floor (1,2,3,4) @ Suraj Towers, Ramatalkes Road, Opp : Asilmetta Bus Stop, Visakhapatnam. Ph : 98491 23328, 63034 54266, 93915 66555 [V- 17721]

TO-LET COMMERCIAL
■ North & East Faced 3200 Sft. Office Space Facing NH-16 for Rent at Sheelanagar, Opposite Sheelanagar HP Bunk. Ph : 88850 63890 [V- 6614]

TO - LET
■ 4 BHK Independent 3000 Sft + Flat @ Seethammadhara, Nr. Doctors Colony Suitable for Office / Residence. Contact : 98481 92347 [V- 635]

Services

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్ 9310515624, 8800496710 [DA-36266]

FOR SALE
■ క్రిమిసంహారక మందులు వాడకుండా, గోఆధారిత సేద్యం చేసి పండించిన ఆర్గానిక్ మామిడిపండ్ల కొరకు సంప్రదించండి. RTC ద్వారా బల్క్ లేదా రిటైల్‌గా పంపగలము. ఫోన్ : 91004 73472 [V-1895]
■ 5 Yrs Running & Well Established Dental Clinic, G/F Lease / Sale @ Jayabheri, 60 Feet Road, Maddilapalem. Ph : 83746 04694, 93914 48699 [V- 634]


పైల్స్ ఫిస్టులా ఫిషర్స్ & వెరికోస్ వెయిన్స్
Dr. Y. రవికుమార్, MD (Homeo)
CMR సెంట్రల్ రోడ్, మద్దిలపాలెం, విశాఖపట్నం
77990 66789

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

MARRIAGE BUREAU
■ క్రిస్టియన్ మేరేజ్ లైన్స్ 1st, 2nd సంబంధాలు చూడబడును. గవర్నమెంట్, ప్రైవేట్, డాక్టర్స్, ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్, వధు, వరులకు సంబంధాలు చూడబడును. ✆ : 96769 82230 [R-1154790]

OLD A/C BYING
■ More Value any onld A/C Buying 4000/- to 5000/- below 5 yr. Ac Buying 6000/- to 12,000/-. Scrap A/C Buying 2500-3000. All A/Cs Buying. Ph : 95509 53369 [V- 776932]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794528]
■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794536]

రొయ్యల చెరువు అమ్మకం
■ తుని దగ్గర 9 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 83090 70869 [P- 1233076]

SEPTIC TANK CLEAN
■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1897]

Wanted

■ Male Receptionist Fluent in English. North Indian Cook (2 years Experience). Bayleaf Resorts Near Zoo Back Side Gate. Cont : 83744 55244 [V-10592]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786320]
■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]
■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10thపాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 99854 32222 [G-6933]
■ విశాఖ సిటీలో HB కాలనీ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. జీతం రూ. 13,500/- PF & ESI సంప్రదించండి. ✆ 70939 31732 [B-1165727]

■ Wanted Incharge & Mother Teachers for Classes 1 to 5th (E.M) Exp. & Qualify Teachers are preferable. Sal : 10,000/- to 20,000/- Cont : Sri Gayatri Vidyanilayam, Maddilapalem, MVP & Madhurawada. Ph : 92466 15567, 92466 12798 [V- 36477]
■ Field Techniciansగా పనిచేయుటకు యువకులు కావలెను. జీతం : 15,000/- + Incentives. Vizag. Contact : 73309 84620 [V-776947]
■ Wanted Incharge & Mother Teachers for Classes 1 to 5th (E.M) Cont : Sri Lakshmi Narayana Vidyalayam, High School Road, Gajuwaka. Ph : 92466 17789, 93951 17820 [V- 36476]
■ Wanted Computer Operator (Female) Minimum 2 Years Experience, Salary Negotiable, Sheelanagar. Cont : 73309 84620 [V- 776948]
■ Rani Memorial (E.M) High School Wanted Teachers for Mathematics from 5th to 9th Class. Maddilapalem. Ph : 90599 06929, 94909 90946 [V- 6137]
■ ఫ్లెక్సీ షాపులో పనిచేయుటకు Photoshop Designers, Operators, Boys కావలెను. @ Ramatalkies, Vizag. ఫోన్ : 99635 33787 [V- 4447]
■ భూమాత గ్రూప్ అడర్బనస్ బ్రాంచ్‌లో మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్లు, టెలీకాలర్లు కావలెను. సాలరీ + కమీషన్ ఇవ్వబడును. ఫోన్ : 70328 71499 [V- 6616]
■ Work from Home ప్రముఖ MNC కంపెనీలో వర్క్ చేయుటకు Male / Female కావలెను. పార్ట్ / ఫుల్ టైం. ఫోన్ : 63002 30437 [V- 776941]
■ వైజాగ్ ఆఫీస్‌లో పనిచేయుటకు డ్రైవర్స్ / ఆఫీస్ వర్క్స్ చేయుటకు 4 వీలర్ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. జీతం : 15వేలు. Qlf : 10th to Degree. 2 వీలర్ Must. ఫోన్ : 93931 12204 [V-794554]
■ Wanted HR Knowledge in Payroll Management, Accountant with perfect Knowledge in tally, filling in GST. Ph : 70759 21977 [V- 36478]
■ వైజాగ్ ఎండాడ దగ్గర అపార్ట్‌మెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ కావలెను. వయస్సు 55 వరకు, జీతం 12 వేలు. ఫోన్: 97051 56333, 97051 56111 [V-1896]
■ Wanted Female Teachers for Classes 1st to 3rd Std. + Subject Teachers Hindi, Telugu, English, Maths, Social & Science. 4th to 7th Std. Computer Operator. Old Post Office. Ph : 95811 26947 [V- 794530]
■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్ బాయ్స్ (M), హౌస్‌కీపింగ్ (F), రిసెప్షనిస్ట్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2395]
■ Wanted Lady Teachers to Teach 1st to 7th. Qlf : Inter / Degree Fluency in English Preferable One Town, Two Town Areas VSP. Ph : 94907 30751, 0891-2566241 [V-777]
■ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు ఉద్యోగ అవకాశం కలదు. అర్హత : ప్రభుత్వ, ప్రైవేట్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగాలలో అనుభవం గలవారు, ఆదాయం : నెలకు 80,000/- నుండి 2,40,000/- వరకు వస్తుంది. మీ అర్హత మీ అనుభవాన్ని బట్టి మీకు తగు ఉద్యోగం మరియు ఆదాయం. ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. నో ఫీల్డ్ వర్క్, వయస్సు : 35సం॥ పైబడి, ఆఫీసులో వర్క్ మాత్రమే. ఇంటర్వ్యూలు : ఈరోజు, రేపు. ఫోన్: 99854 61280 [V-621]

CHANGE OF NAME
I, GOTTUMUKKALA JESSI RATNA KUMARI (Old Name), W/o. MANUKONDA MANIKYALA RAO, residing at D.No.64-4-17, Canara Bank Lane, Ramnagar, Malkapuram Post, Visakhapatnam District, AP. Change my Name from GOTTUMUKKALA JESSI RATNA KUMARI (Old Name) to MANUKONDA RATNA KUMARI (New Name) henceforth I am being called as MANUKONDA RATNA KUMARI (New Name) for all purposes.

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd. VRS, టీచర్స్ కావలెను. F/P టైం, శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 98482 27077 [V- 2341]
■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 97017 19746 [V- 2358]
■ SBI Life లో అడ్వైజర్ / సేల్స్ మేనేజర్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th - డిగ్రీ & Govt. & Pvt., Rtd., ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్ వైఫ్స్, Ex. సర్వీస్ మెన్స్ సంప్ర. PM : 30k - 50k. ఫోన్ : 90522 18862 [V-1892]
■ విశాఖపట్నంలో ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ వర్కర్స్ కావలెను. నో క్వాలిఫికేషన్. సంప్ర॥ 8341024265, 8801055445 [G-786253]
■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డెలివరీ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]
■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640400073 [HA-181]
■ WANTED STAFF : Primary (I-V) : English, Higher (VI-X): English, Social, Physics & P.T, Salary no bar for deserved Candidates, Nath Vidyaniketan, Amalapuram. 9676424252. [C-784742]
■ Wanted Faculty To Teach Hotel Management And Bussiness Management Subjects for a college in Vijayawada Qualification: MBA. Con: 7893687402. [C-784744]
■ వైజాగ్ రిలయన్స్ రిటైల్ నందు పని చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. Qlf : ITI/Diploma. Sal. + ESI + PF కలదు ✆ 96666 35187 [B-116]
■ Wanted Qualified English Speaking Math, Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. AndhraPradesh. Ph.9347658390. send resume to: ftwn_1999@yahoo.com [P- 861]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం